కుమ్రం భీం వర్ధంతికి తరలి రావాలి

కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కెరమెరి,అక్టోబర్ 22 : ఈనెల 28న జరిగే కుమ్రం భీం వర్ధంతి సభకు ఆదివాసీలందరూ అత్యధికంగా తరలిరావాలని ఆల్ ఇండియా గోండ్వానా అస్మిత బహుదేశ సంఘం నాయకు లు పిలుపునిచ్చారు. జల్ జంగల్ జమీన్ నినా దం కోసం పోరాటం చేసిన కుమ్రం భీం పోరుగడ్డ జోడేఘాట్ వద్ద ఆదివారం సంఘం నాయ కులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తున్నదని కొనియాడారు. భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా కుమ్రం భీం మ్యూజియాన్ని సందర్శకులను ఆకర్షించే విధంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దా రని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమ్రం భీం మనవడు కుమ్రం సోనే రావ్, ఆల్ ఇండియా గోండ్వానా అస్మిత బహుదేశ సంఘం అధ్యక్షుడు మడవి అశోక్, నాయకులు జ్ఞానేశ్వర్, దుర్వా దేవరావ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 22 : బీఆర్ఎస్‌తోనే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని పార్టీ మండల కో-ఆర్డినేటర్ షేక్ సుఫియాన్ అన్నారు. మండలంలోని హీరాపూర్, మోడిగూడ, పాటగూడ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయ క్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, మడావి భీంరావ్, మాజీ ఎంపీ టీసీ కనక హనుమంత్‌రావ్, బీఆర్ఎస్ నాయకులు తొడసం హరిదాస్, బాల్‌సింగ్, పరశురాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

● హస్నాపూర్ గ్రామంలో

ఉట్నూర్,అక్టోబర్ 22 : మండలంలోని హస్నాపూర్ గ్రామంలో బీఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు జాదవ్ అజయ్, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ సమీపంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సద్దుల బతుకమ్మ సంబురాలు

- ఉట్టిపడిన సంస్కృతి,సంప్రదాయం
- బతుకమ్మ పాటలతో మార్మోగిన పల్లెలు

ఆసిఫాబాద్,అక్టోబర్22: పుడమి తల్లి పూల జల్లులలో పులకించింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడి పాడగా.. పల్లె,పట్నం హరివిల్లులా మారిం ది. ఆదివారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబురాలు జిల్లా వ్యాప్తంగా వైభవోపేతంగా జరిగాయి. ఒక్కక్క పువ్వేసి చందమామా .... రెండెసి పులేసి చందమామా రెండు జాములై చందమామా...అంటు ఎంతో ఉత్సాహంగా మహిళలు,యువతులు,చిన్నారులు ఆడి పాడారు. ఉద యం నుంచి రంగు రంగుల పూలతో ఎంతో అందంగా బతుకమ్మను తయారు చేసి సాయంత్రం వేళ అన్ని బతుక మ్మలను ఒక్క చోటుకు తీసుకెళ్లి వేడుకలు జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ ,ఆడ బిడ్డల ఉయ్యాల పాటలతో వాడ వాడ హోరెత్తగా, తెలంగాణ సంస్కృతి , సంప్రదయం ప్రతిబింబించింది. దీంతో పాటు డీజే పాటలకు మహి ళలు,యువతులు దాండియా ఆడారు. బతుకమ్మకు తొమ్మిది రకాల నైవేద్యాలను సమర్పించారు. పసుపుతో చేసిన గౌరమ్మను పూజించి ముత్తైదువులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్, రాజంపేట్, జన్కాపూర్, శివకేశవమందీర్, బ్రహ్మణ్‌వాడ, పైకాజీనగర్,పొట్టిశ్రీరాముల చౌక్‌తో పాటు పలు కాలనీ లలో, మండలంలోని గ్రామాల్లో వేడుకలు అంబరాన్నం టాయి. వేడుకల అనంతరం పెద్దవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

రెబ్బెన, అక్టోబర్ 22: మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. గోలేటి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో సింగ రేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేం దర్, పీవో ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్, సేవా సభ్యులు సోల్లు లక్ష్మి, కుందారపు శంకరమ్మ లతో పాటు పలువురు ఉన్నారు.

జిల్లా కేంద్రంలోని పోట్టిశ్రీ రాములు చౌక్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గోలేటి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లోబతుకమ్మ ఆడుతున్న జీఎం రవిప్రసాద్

దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలో సోమవారం విజయ దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కేస్లాపూర్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ, ఉత్సవ సమితిలు భారీ ఏర్పాటు చేశాయి . కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయం త్రం ఐదు గంటలకు ప్రముఖులు, భక్తులు విశేషంగా పాల్గొనగా శమీ వృక్ష పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. అనంతరం భక్తులను అలరించేందుకు భక్తి, సంగీత వినోద కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీరామచంద్రుని ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణం నుంచి పెద్దవాగు వంతెన వరకు విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

దసరా ఉత్సవాలకు ముస్తాబైన కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయం

కుమ్రం భీమ్‌కు ఘన నివాళి

కోటపల్లి, అక్టోబర్ 21 : కోటపల్లిలో ఆదివాసీ కొలావర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన వీరుడు కుమ్రం భీం జయంతిని ఘనంగా నిర్వహించారు. కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం మధూకర్, ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, కోశాధికారి కొమిరెల్లి విజయ్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన యోధుడు కుమ్రం భీం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్, శశి, కిరణ్, సిద్ధు, పవన్, అశోక్, శ్రీకాంత్, పున్నం తదిత రులున్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, అక్టోబర్ 22: అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కుమ్రం భీం జయంతి వేడుకని సంఘం సభ్యులు ఆది వారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కరీంనగర్ చౌర స్తాలో కుమ్రంభీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన ఆదివాసుల కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈసంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్, ప్రధానకార్యదర్శి బైరం రవి, పట్టణ అధ్యక్షుడు తోగరి రాజు, పట్టణ ప్రధానకార్య దర్శి అల్లంపల్లి రమేశ్ ఉన్నారు.

కోటపల్లి : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లక్షెట్టిపేట : విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాహితీ సంరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 22 : జిల్లా సాహితీ సంర క్షణ సమితి ఆవిర్భవ దినోత్సవాన్ని ఆదివారం సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కవి సమ్మేళన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు హాజరయ్యారు. సంస్థ గౌరవ అధ్య క్షుడు బిజుమళ్ల ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథలకు దుస్తుల పంపిణీ

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 22 : విలేజ్ శ్రీరాంపూర్ లోని శ్రీ సాయి అందుల పాఠశాల, అనాథ వృద్ధులకు ఆది వారం శ్రీరాంపూర్ ఓసీపీకి చెందిన బండారి రాయమల్లు, తన కుమారుడు చింటు, కూతురు అల్లుడు నిహారిక, క్రాంతికుమార్ దసరా కానుకగా నూతన దుస్తులు అందిం చారు. తల్లితండ్రులు బండారి రాములు, వెంకటమ్మ, తన భార్య లక్ష్మిల జ్ఞాపకార్థం అనాథ వృద్ధులకు, అంద విద్యా ర్థులకు దుస్తులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందిస్తున్నట్లు తెలిపారు. .

ఘనంగా అష్ఫాఖుల్లాఖాన్ జయంతి

మందమర్రి, అక్టోబర్ 22: భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అష్ఫాఖుల్లాఖాన్ నేటి యువతకు ఆద ర్శమని మాజీ సైనికుడు, సింగరేణి ఎస్ అండ్ పీసీ ఉద్యోగి రాజేశ్ పిహ్వాల్ అన్నారు. స్థానిక ఒకటవ జోన్‌లోని తన నివాసంలో అష్ఫాఖుల్లాఖాన్ జయంతిని ఘనంగా నిర్వ హించారు. అష్ఫాఖుల్లాఖాన్ చిత్ర పటానికి రాజేశ్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ దంపతులు పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం కేకేకట్ చేసి పంపిణీ చేశారు.